నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
వనపర్తి
ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 5, 2023
WANAPARTHY
పేజీలు : 12
PAGES



మక్తల్‌లో ప్రజాఆశీర్వాద సభకు సిద్ధమైన వేదిక

- మూడు జిల్లాలు.. నాలుగు సభలు
- రేపు జన నేత, సీఎం కేసీఆర్ రాక
- దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, గద్వాలలో భారీ బహిరంగ సభలు
- జనసమీకరణలో పార్టీశ్రేణులు
- సీనియర్ నేతల చేరికతో కారుజోరు
- మరింత పెరిగిన ఎన్నికల వేడి

సెంటర్ స్ప్రెడ్‌లో..

# ప్రజా ఆశీర్వాదం కోసం..

ప్రజా ఆశీర్వాదం కోసం జననేత, గులాబీ బాస్ కేసీఆర్ రానున్నారు. సోమవారం మూడు జిల్లాల్లో నాలుగు సభలు హోరెత్తనున్నాయి. దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, గద్వాలలో భారీ బహిరంగ సభలకు బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు చేశాయి. పెద్ద మొత్తంలో జనసమీకరణ చేపట్టి టూర్‌ను విజయవంతం చేసే పనిలో మంత్రులు, ఎమ్మెల్యేలు నిమగ్నమయ్యారు. కార్యక్రమాలు 'న భూతో.. నా భవిష్యత్' అన్న చందంగా నిర్వహించాలన్న పట్టుదలలో నేతలు ఉన్నారు. కాగా ఉమ్మడి జిల్లాలో ముఖ్యమంత్రి వరుస సభలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ పెరిగింది. ఇప్పటికే సీనియర్ నేతల చేరికతో కారు జోరు మీదుండగా.. ప్రతిపక్ష పార్టీలు మాత్రం స్పీడ్‌ను అందుకోలేక చతికిలబడ్డాయి. ఈ ఎన్నికల్లోనూ గత ఫలితాలు రావడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు, నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

- మహబూబ్‌నగర్, నవంబర్ 4
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో సామాన్యులకు మేలు
- దళితుల ఆర్థికాభివృద్ధికే 'దళిత బంధు'
- ప్రగతిని ఆశీర్వదించి మరో అవకాశం ఇవ్వాలి
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- దళితవాడలో ఇంటింటి ప్రచారం చేసిన మంత్రి
- బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించిన దళితవాడ మహిళలు

వివరాలు 8లో..

## అభివృద్ధికి అండగా నిలవాలి

'అభివృద్ధికి అండగా నిలవాలి.. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోతోనే సామాన్యులకు మేలు జరుగుతుంది.. గత ప్రభుత్వాలన్నీ దళితులను ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయి.. వారి బాగోగుల కోసం ఆలోచించింది లేదు.. కానీ తెలంగాణ ప్రభుత్వం దళితులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టింది.. నియోజకవర్గంలో ఎవరూ చేయనంత అభివృద్ధి చేసిన తనను ఆశీర్వదించి, మరోసారి అవకాశం ఇవ్వాలి.. అని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని మారెమ్మకుంట నుంచి గాంధీనగర్ వరకు శనివారం మంత్రి ఇంటింటి ప్రచారం చేస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. దళితవాడలోని మహిళలు పెద్ద ఎత్తున మంత్రికి స్వాగతం పలికి తామంతా బీఆర్ఎస్‌కే మద్దతుగా ఉంటామని ప్రకటించారు. వనపర్తిలోని రామాలయం, ఆర్టీసీ కాలనీలకు చెందిన 300మంది నాయకులు, యువకులు బైక్ ర్యాలీ నిర్వహించి మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

-వనపర్తి, నవంబర్ 4

జిల్లా కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



- మూడోసారి కేసీఆర్‌ను సీఎంను చేసుకుందాం
- కాంగ్రెసోళ్లతో అప్రమత్తంగా ఉండండి
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- అభివృద్ధి చేసే నాయకుడిని మరువొద్దు
- నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు
- గులాబీ పార్టీలో భారీగా చేరిన వివిధ పార్టీల నాయకులు

8లో..

## బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించండి

- ర్యాంప్‌ల పక్కన రేలింగ్ ఏర్పాటు చేయాలి
- ఎన్నికల సిబ్బందికి భోజనవసతి, బస కల్పించాలి
- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల్లో పోలింగ్ కేంద్రాల పరిశీలన

3

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## రెండో రోజు ఏడు నామినేషన్లు

- కొల్లాపూర్ బీరం తరఫున నామినేషన్ దాఖలు
- జడ్చర్లలో నామినేషన్ వేసిన ట్రాన్స్ జెండర్
- వనపర్తి, నారాయణపేట, అలంపూర్‌లో నామినేషన్లు వేసిన స్వతంత్ర అభ్యర్థులు
- సోమవారం నుంచి ఊపందుకునే అవకాశం..

4